క్లుప్తంగా

మండవల్లి సొసైటీ అధ్యక్షుడిగా సత్య వరప్రసాద్



మండవల్లి: మండవల్లి పీఏసీఎస్ అధ్యక్షుడిగా గుడివాడ సత్యవరప్రసాద్(బాబి), డైరెక్టర్లుగా చొప్పరపు విజయ్, కుంచె చింతాలు మంగళ వారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన బాబిని ఎంపీపీ పెద్దిరెడ్డి శ్రీరామ దుర్గాప్రసాద్, ఏఎంసీ చైర్మన్ చేబోయిన వీర్రాజు, సర్పంచ్ మెండా ఝాన్సీ, వైఎస్సార్ సీపీ మండలాధ్యక్షుడు గు మ్మడి వెం కటేశ్వరరావు, గుడివాడ చిట్టిబాబు, ప్రొఫెసర్ విజయ్‌కుమార్ సత్కరించారు.

తహసీల్దార్ బాధ్యతల స్వీకరణ



ముదినేపల్లి రూరల్: ముదినేపల్లి తహసీల్దార్‌గా ఎస్ఎల్ఎం కుమారి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఎన్నికల బదిలీల్లో భాగంగా సామర్లకోట నుంచి ఆమె ఇక్కడకు వచ్చారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణను కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అం దజేశారు.

బ్రహ్మాస్త్రం తయారీపై అవగాహన

మండవల్లి: మండలంలోని అల్లినగరంలో ప్రకృ తి వ్యవసాయ సీఆర్పీ గౌతమ్‌కుమార్ ఆధ్వ ర్యంలో మంగళవారం బ్రహ్మాస్త్రం తయారీ వి ధానం, ఉపయోగాలను ప్రయోగాత్మకంగా తె లియజేశారు. ఈ సందర్భంగా గౌతమ్‌కుమార్ మాట్లాడుతూ మినుము పంటపై లద్దె నివార ణకు 100 లీటర్ల నీటికి ఐదు లీటర్ల బ్రహ్మాస్త్ర కలిపి పిచికారీ చేయాలన్నారు. కార్యక్రమంలో మండల ఇన్‌చార్జి నాగవిజయ, ఐసీఆర్పీ నాగ రాణి, వీఏఏ నాగేశ్వరమ్మ పాల్గొన్నారు.

తహసీల్దార్‌ను అభినందించిన ఎంపీడీఓ



గుడ్లవల్లేరు: గుడ్లవల్లేరు తహసీల్దార్‌గా బాధ్య తలను స్వీకరించిన వై.శ్రీనివాస్‌ను ఎంపీడీఓ డి.శ్రీనివాస్ మంగళవారం పుష్పగుచ్ఛాలను అందించి అభినందించారు. ఆయనతో పాటు ఎంఈఓ జి.గోపాలరావు, ఈఓపీఆర్డీ వి.దిలీప్ కుమార్, కార్యదర్శి ఎ.జె.ఎల్.నరసింహారావు పాల్గొన్నారు.

పమిడిముక్కల తహసీల్దార్‌గా సత్యనారాయణ



పమిడిముక్కల: పమిడిము క్కల తహసీల్దార్‌గా కేవీవీ సత్యనారాయణ ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ఈయన కాకానాడ జిల్లా గండేపల్లి నుంచి ఎన్నికల బదిలీల్లో భాగంగా ఇక్కడకు వచ్చారు. ఇంతవరకు ఇక్కడ పనిచే సిన తహసీల్దార్ డెక్కా రాజ్యలక్ష్మి పశ్చిమ గోదావరి జిల్లా కోరుకొండకు బదిలీపై వెళ్లారు. సత్యనారాయణను కార్యాలయ సిబ్బంది, వీఆర్వోలు పరిచయం చేసుకుని అభినందనలు తెలిపారు.

ఉపాధి హామీ ప్రజావేదిక

మండవల్లి: స్థానిక మండల పరిషత్ కార్యా లయం వద్ద ఉపాధి హామీ పనుల సామాజిక తనిఖీ(ప్రజావేదిక) కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. 2022-2023 సంవత్సరంలో రూ.6 కోట్లతో పనులు చేపట్టగా, ఉపాధి హామీ పథకం జిల్లా అధికారి ఎ.రాము సిబ్బందితో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ పెద్దిరెడ్డి శ్రీరామ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ ఉపాధి పనుల ద్వారా రైతులకు ఎంతో వెసు లుబాటు కలుగుతుందన్నారు. ఎంపీడీఓ ఆర్.బేబి శ్రీలక్ష్మి, జిల్లా ఉపాధి హామీ పథకం సిబ్బంది, సర్పంచ్ మెండా ఝాన్సీ, ఎంపీఓ నవీన్ పాల్గొన్నారు.

15లోగా కంప్యూటరీకరణ చేయాలి

ముదినేపల్లి రూరల్: ముదినేపల్లి కేడీసీసీ బ్యాం క్ బ్రాంచ్ పరిధిలోని అన్ని సొసైటీల్లో ఈ నెల 15లోగా వివరాలను కంప్యూటరీకరణ చేయాలని బ్రాంచ్ మేనేజర్ వీవీఎల్ఎస్ కుమార్ కోరారు. సొసైటీల సీఈఓలు, కం ప్యూటర్ ఆపరేటర్లు, సిబ్బందితో బ్రాంచ్ కార్యాలయంలో సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. సొసైటీల్లో సభ్యులైన ప్రతి ఒక్కరి వివరాలను కంప్యూటరీకరణ చేయా లన్నారు. భూముల వివరాలతో పాటు ఆధార్ కార్డుల నంబర్లు నమోదు చేస్తే భవిష్యత్తులో ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కాబోవన్నారు. సొసైటీల్లో సభ్యులై ఉండి ఇతర గ్రామాల్లో నివాసముంటున్న వారి వివరాల సేకరణలో జాప్యం జరిగే అవకాశముందని సిబ్బంది మేనే జర్‌కి తెలుపగా తగిన సూచనలు చేశారు. బ్రాంచ్ సూపర్‌వైజర్ మోరు నాగభూషణం, సొసైటీల కార్యదర్శులు పాల్గొన్నారు.

జగనన్న పాలనలో మహిళలకు పెద్ద పీట

గుడివాడ ఎమ్మెల్యే కొడాలి నాని



రుణమాఫీ చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే కొడాలి నాని

గుడివాడ టౌన్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలనలో మహిళల ఆర్థికాభివృద్ధికి పెద్ద పీట వేస్తున్నారని గుడివాడ ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటే శ్వరరావు(నాని) అన్నారు. స్థానిక ఎన్టీఆర్ స్టేడి యంలో గుడివాడ అర్బన్, రూరల్ మండలాల డ్వాక్రా సంఘాల మహిళలతో మంగళవారం సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి కోట్లాది రూపాయలు మహిళలకు వివిధ పథ కాల ద్వారా అందజేస్తూ వారి ఆర్థిక ఎదుగుదలకు కృషి చేస్తున్నారన్నారు. అందులో భాగంగానే వైఎస్సార్ ఆసరా పథకం ద్వారా నాల్గో విడతలో భాగంగా గుడివాడ అర్బన్ పరిధిలోని 13,014 మంది లబ్ధిదారులకు రూ.12.7 కోట్లు, గుడివాడ రూరల్ మండలానికి సంబంధించి 6,932 మంది లబ్ధిదారులకు రూ.5.62 కోట్లు రుణమాఫీ చేశార న్నారు. గతంలో ముఖ్యమంత్రిగా ఉన్న చం ద్రబాబు నాయుడు డ్వాక్రా మహిళలకు రుణమాఫీ చేస్తామని, బంగారం ఇంటికి తెస్తామని రకరకాల హామీలు ఇచ్చి, ఒక్క పైసా కూడా రుణమాఫీ చేయని చంద్రబాబు ఇప్పుడు మళ్లీ హామీలతో ప్రజ లను మోసం చేస్తున్నాడని, ఆ మాటలు నమ్మవద్ద న్నారు. తిరిగి జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేసేందుకు మహిళలు నడుం బిగించాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జి.బాలసుబ్ర హ్మణ్యం, అసిస్టెంట్ కమిషనర్ డీటీవీ కృష్ణారావు, రూరల్ మండల ఎంపీపీ గద్దే పుష్పరాణి, వైస్ ఎం పీపీ నాగమల్లేశ్వరి, మార్కెట్ యార్డు చైర్ పర్సన్ మట్టా నాగమణి, మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు మాదాసు వెంకట లక్ష్మీకుమారి, చింతల భాస్క రరావు, జ్యోతుల సత్యవేణి, అల్లం సూర్యప్రభ, వైఎస్సార్ సీపీ జిల్లా అధికార ప్రతినిధి ఎంవీ నారాయణరెడ్డి, పట్టణ అధ్యక్షుడు గొర్ల శ్రీను, నాయకులు పాలేటి చంటి, పాలడుగు రామ్ ప్రసాద్, డాక్టర్ మలిరెడ్డి రవి, మెరుగుమాల కాళీ, షేక్ బాజీ, షేక్ సయ్యద్, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు తోట మునిమ్మ పాల్గొన్నారు.

కరాటే పోటీల్లో ఏఎన్ఎం విద్యార్థుల ప్రతిభ



విజేతలను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ పూర్ణచంద్రారెడ్డి

పామర్రు: కరాటే పోటీల్లో తమ హైస్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబర్చి విజేతలుగా నిలిచారని ఏఎన్ఎం హైస్కూల్ ప్రిన్సిపాల్ పూర్ణచంద్రారెడ్డి తెలిపారు. విజేతలైన విద్యార్థులను మంగళవారం అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 4వ తేదీన బాపట్లలో జరిగిన రాష్ట్ర స్థాయి కరాటే పోటీల్లో విద్యార్థులు విశేష ప్రతిభ కనబర్చారని తెలిపారు. అండర్-14 బాలుర కటా విభాగంలో తొమ్మిదో తరగతికి చెం దిన అభిషేక్‌కుమార్ ప్రథమ స్థానం సాధించినట్లు పేర్కొన్నారు. అండర్-14 కటా బాలుర విభాగం లో 6వ తరగతి విద్యార్థి మణికంఠ, అండర్-12 కటా బాలుర విభాగంలో శ్రీ కార్తికేయ తృతీయ స్థానం సాధించినట్లు తెలిపారు. విజేతలకు శిక్షణ ఇచ్చిన కోచ్ వీవీఎస్ రామకృష్ణను ప్రిన్సిపాల్, ప్రధానోపాధ్యాయులు శామ్యుల్, ఉపాధ్యాయులు అభినందించారు.

కూచిపూడి ఎస్ఐ సందీప్ బదిలీ

కూచిపూడి(మొవ్వ): కూచిపూడి ఎస్ఐగా డీ సందీప్ సాధారణ బదిలీల్లో భాగంగా కంకిపాడు స్టేషన్‌కు బదిలీ అయ్యారు. ఎన్నో ప్రతిష్టాత్మకమైన కేసులను ఛేదించి తనకంటూ ఓ ప్రత్యేకమైన గుర్తింపుని ఎస్ఐ సంపాదించుకున్నారు.

జూదరుల అరెస్ట్

కైకలూరు: పేకాట శిబిరం దాడిచేసిన పోలీసులు నలుగురిని అరెస్టు చేసి, రూ.6,500ను స్వాధీనం చేసుకున్నారు. మంగళవారం మండలంలోని శ్యామలాంబపురం గ్రామ శివారులో భారీ పేకాట జరుగుతోందని సమాచారం రావడంతో మండవల్లి పోలీసులు దాడి చేశారు. సరిహద్దు కైకలూరు మం డలం కావడంతో నిందితులను కై కలూరు టౌన్ స్టేషన్‌కు అప్పగించారు. పేకాట శిబిరం వద్ద 24 ద్వి చక్ర వాహనాలను కూడా స్వాధీనం చేసుకున్నారు. టౌన్ సీఐ ఆకుల రఘు కేసు నమోదు చేశారు.

9న ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ



ఎంపీడీఓ సత్యనారాయణకు ఆల్బెండజోల్ మాత్రలు అందజేస్తున్న ఆరోగ్య సిబ్బంది

తోట్లవల్లూరు: జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం పురస్కరించుకుని ఈ నెల 9న జరిగే ఆల్బెండజోల్ మాత్రల పంపిణీని విజయవంతం చేయాలని ఎంపీడీఓ ఐ.సత్యనారాయణ సూచిం చారు. ఈ విషయమై స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి టాస్క్‌ఫోర్స్ సమావేశం మంగళవారం జరిగింది. నులి పురు గుల నిర్మూలన కోసం 19 ఏళ్ల లోపు వయస్సున్న బాల, బాలికలకు ఆల్బెండ్ జోల్ మాత్రలు మింగిం చటం జరుగుతుందన్నారు. అన్ని ప్రభుత్వ పాఠశా లల్లోని విద్యార్థులకు నులిపురుగుల నిర్మూలన మాత్రలు ఆరోగ్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు, అంగ న్‌వాడీ కార్యకర్తలు పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు. దీనికి సంబంధించి ఆల్బెండ్ జోల్ మాత్రలను సీహెచ్ఓ కోటేశ్వరమ్మ ఎంపీడీఓకు అం దజేశారు. ఎంఈఓ-2 సురేష్, ఎంపీహెచ్ఈఓ మాణిక్యం పాల్గొన్నారు.

నులిపురుగుల నివారణకు సహకరించండి



బ్రోచర్లు ఆవిష్కరిస్తున్న వైద్యులు, అధికారులు

గుడివాడ టౌన్: చిన్నారుల్లో అస్వస్థతకు, బలహీన తకు నులిపురుగులు కారణమని, వాటి నివారణకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సహకరించాలని పీపీ యూనిట్ వైద్యాధికారి డాక్టర్ సి.సుదర్శ న్‌బాబు అన్నారు. స్థానిక మున్సిపల్ కార్యాలయం కౌన్సిల్ సమావేశం హాలులో పాఠశాలల ప్రధానో పాధ్యాయులకు, జూనియర్ కళాశాలల ప్రతిని ధులకు మంగళవారం అవగాహనా సదస్సు నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 9వ తేదీ జాతీయ నులిపురుగుల నివారణా దినోత్సవాన్ని పురస్కరించుకుని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్, మున్సిపల్ పాఠశాలల్లో ఆల్‌బెండ్‌జోల్ మాత్రలు పంపిణీ ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. అనంతరం నులిపురుగుల నివారణ బ్రోచర్లును ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల విద్యా శాఖాధికారులు ఐ.విజయ్, బి.బాలాజీ, అర్బన్ హెల్త్ సెంటర్ వైద్యులు డాక్టర్ జాన్ డేవిడ్ ట్విన్సన్, డాక్టర్ తేజస్విని, డాక్టర్ కెజియా, డాక్టర్ జోగానం ద్, డాక్టర్ అనూరాధ, డాక్టర్ సుష్మ, సీడీపీఓ విజయా ఫ్లారెన్స్ పాల్గొన్నారు.

క్రీడా పోటీల్లో గుడ్లవల్లేరు విద్యార్థుల విజయ కేతనం



విజేతలతో ప్రిన్సిపాల్ డాక్టర్ కరుణకుమార్

గుడ్లవల్లేరు: జేఎన్‌టీయూ కాకినాడ వారి ఆధ్వర్యం లో జనవరి, ఫిబ్రవరిలో నిర్వహించిన వివిధ అం తర్ కళాశాలల క్రీడా పోటీల్లో శేషాద్రిరావు గుడ్లవ ల్లేరు ఇంజినీరింగ్ కాలేజీ విద్యార్థులు విజయ కేతనం ఎగురవేశారు. ఈ విషయాన్ని మంగ ళవారం ఆ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ బి.కరుణ కుమార్ విలేకరులకు తెలిపారు. పలు పోటీల్లో తమ విద్యార్థులు తలపడి ట్రోఫీని కైవసం చేసుకు న్నారని చెప్పారు. లకిరెడ్డి బాలిరెడ్డి కాలేజీలో నిర్వ హించిన పురుషుల సాఫ్ట్‌బాల్‌లో ద్వితీయం, సారథి ఇంజినీరింగ్‌లో నిర్వహించిన మహిళల బాల్ బ్యాడ్మింటన్‌లో ప్రథమ, పురుషుల బాల్ బ్యాడ్మింటన్‌లో తృతీయ స్థానం సాధించినట్లు చెప్పారు. అలాగే వడ్లమూడి విజ్ఞాన్ యూనివర్సి టీలో నిర్వహించిన జాతీయ క్రీడల్లో మహిళల వాలీ బాల్‌లో ప్రథమ స్థానంతో పాటు ట్రోఫీ, రూ.15వేల నగదు బహుమతిని పొందినట్లు పేర్కొ న్నారు. అథ్లెటిక్స్‌లో షాట్ పుట్‌లో బంగారు పతకం , 800 మీటర్లు, 400 మీటర్ల పరుగు పందెంలో వెం డ పతకాలను సాధించారని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వినూత్నంగా నిర్వహిస్తున్న 'ఆడుదాం ఆంధ్రా' జిల్లా స్థాయి క్రీడల్లో భాగంగా వాలీబా ల్‌లో ప్రథమ స్థానం కైవసం చేసుకున్నారని తెలి పారు. విజేతలను కాలేజీ సలహాదారు డాక్టర్ పి.ర వీంద్రబాబు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి.కోదండ రామారావు, పీడీలు మత్తి శివశంకర్, వెంకటేష్, పూజిత, అధ్యాపకులు అభినందించారు.

జగనన్న ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్ ప్రక్రియ పరిశీలన



మండవల్లిలో రిజిస్ట్రేషన్ ప్రక్రియను పరిశీలిస్తున్న సర్పంచ్ ఝాన్సీ



కూచిపూడిలో రిజిస్ట్రేషన్ ప్రక్రియను పరిశీలిస్తున్న తహసీల్దార్, ఎంపీడీఓ



పామర్రు సచివాలయం-4లో ఉద్యోగులతో మాట్లాడుతున్న ఎంపీడీఓ భారతి

మండవల్లి: మండవల్లిలో జగనన్న ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్ ప్రక్రియను సర్పంచ్ మెండా ఝాన్సీ మంగళవారం పరిశీ లించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్‌ను పేద వర్గాలకు ఆర్థిక ఇబ్బందులు లేకుండా చేయిస్తుండటంతో వారు ఎంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. వైఎస్సార్ సీపీ నాయ కుడు మెండా సురేష్, వీఆర్వో కమల్ హాసన్, బి.నా గూరు, శ్రీనివాస్, గాయత్రి పాల్గొన్నారు.

రిజిస్ట్రేషన్లు వేగవంతం చేయండి

కూచిపూడి(మొవ్వ): జగనన్న కలనీల్లోని నివేశనా స్థలాల రిజిస్ట్రేషన్లు వేగవంతం చేయాలని మొవ్వ తహసీల్దార్ సీహెచ్ వెంకటలక్ష్మి, ఎంపీడీఓ జి.చంద్రశే ఖరరావు సూచించారు. మంగళవారం వారు కూచి పూడి, పెదపూడి గ్రామ సచివాలయంలో జరుగు తున్న రిజిస్ట్రేషన్ ప్రక్రియను పరిశీలించారు. కూచిపూ డిలో 222 నివేశనా స్థలాలకు గాను 85 రిజిస్ట్రేషన్లు పూర్తిచేసినట్లు తెలిపారు. వీరితో పాటు డీటీ సీహెచ్ గోపాలరావు, వీఆర్వో ఎం.ఖాశీం ఉన్నారు

పామర్రులో..

పామర్రు: జగనన్న కాలనీలలో ఇచ్చిన స్థలాల రిజిస్ట్రే షన్‌ల ప్రక్రియను వేగవంతం చేయాలని పామర్రు ఎం పీడీఓ ఎం.భారతి అన్నారు. గ్రామంలోని 2, 3, 4, 5 సచివాలయాలను మంగళవారం ఆమె పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన వారికి అందించే బాధ్యత సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లపై ఉంద న్నారు. సచివాలయల వద్ద నిర్వహిస్తున్న జగనన్న కాలనీలలోని స్థలాల రిజిస్ట్రేషన్ కార్యక్రమాలను చురుగ్గా నిర్వహించాలన్నారు. మహిళా సంర క్షణ కార్యదర్శులు శ్రీలత, శ్రావణ్, సంక్షేమ శాఖ సహాయ కులు పల్లవి జ్యోతి, రాజు, సమీర్ హుస్సేన్, గ్రేడ్-5 కార్యదర్శులు మణికంఠ, ప్రియాంక, మధు, అయ్యప్ప ప్రసాద్ పాల్గొన్నారు.

ఆకట్టుకున్న పరమవీర్‌చక్ర జవాన్ల చిత్రాలు

మచిలీపట్నంటౌన్: నగరంలోని పీఎం శ్రీ కేంద్రీయ విద్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన పరమ వీర్ చక్ర భారత జవాన్ల చిత్రపటాల ప్రదర్శన ఆకట్టు కుంది. దేశం కోసం ప్రాణ త్యాగాలు చేసిన భారత జవాన్ల చిత్రాలను ప్రదర్శించి వాల్ ఆఫ్ హీరోస్ కార్య క్రమాన్ని నిర్వహించారు. అలాగే ఐ-సెట్ తరగతుల నిర్వహణ కోసం ఏర్పాటు చేసిన డిజిటల్ ప్యానల్ గదిని ప్రారంభించారు. పరమవీర్‌చక్ర చిత్రాలను ఆం ధ్ర హాస్పిటల్ ఈడీ కె.పూర్ణచంద్రరావు, వీఎంసీ కమిటీ సభ్యులు ఫణికుమార్, సుభాషిణి, రమణమ్మ, వరప్రసాద్, ప్రిన్సిపాల్ ఆసిఫ్ హుస్సేన్, హెచ్ఎం జె.గ్లోరీ స్వరూపరాణి పాల్గొన్నారు.

కర్రసాములో ఈశ్వర్ అకాడమీ విద్యార్థులకు బంగారు పతకాలు

అవనిగడ్డ: సౌత్ ఇండియా కర్రసాము చాంపియన్ షిప్ పోటీల్లో ఈశ్వర్ యూనివర్సల్ ఆర్ట్స్ అకాడ మీకి చెందిన పలువురు విద్యార్థులు బంగారు పత కాలు సాధించినట్టు అకాడమీ నిర్వాహకురాలు ఈశ్వర్ తెలిపారు. నెల్లూరులో జరిగిన జాతీయ స్థాయి పోటీల్లో పలు రాష్ట్రాల నుంచి 300 మంది విద్యార్థులు పోటీపడగా, కాడెట్ విభాగంలో జి.కౌ ఏక్ రెండు బంగారు పతకాలు, ఒక రజత పతకం, పి.భువన్ చంద్రారెడ్డి ఒక రజత, ఒక కాంస్య, ఫైట్, కటా విభాగంలో సీహెచ్ సాత్విక రెండు బంగారు పతకాలు, కేఎల్ఎస్ లాస్యశ్రీ ఒక బంగారు, ఒక రజత పతకం, జూనియర్ విభాగంలో ఎస్.జాహ్న విశ్రీ రెండు బంగారు పతకాలు, టి.రవినాగ అరవింద్ ఒక బంగారు, ఒక రజత, సబ్ జూని యర్ విభాగంలో ఎం.ఫణి గిరిధర్ ఒక బంగారు, ఒక రజత, ఒక కాంస్య పతకం సాధించినట్టు చెప్పారు. ఈ సందర్భంగా విజేతలను కర్రసాము అసోసియేషన్ జిల్లా అధ్యక్షురాలు పి.విశ్వ అభినందించారు. కార్యక్రమంలో కోచ్ కెవి సుబ్బారావు పాల్గొన్నారు.

హాకీలో సత్తా చాటిన పమిడిముక్కల విద్యార్థులు



హాకీ విజేతలతో హెచ్ఎం కేశవనారాయణ

పమిడిముక్కల: మచిలీ పట్నం జాతీయ కళా శాలలో ఇటీవల జిల్లా స్థాయి హాకీ పోటీల్లో పమిడిముక్కల హైసూ ్కల్ విద్యార్థులు సత్తా చాటారు. సబ్ జూని యర్ బాలుర విభాగం లో బొల్లా సతీష్‌బాబు, మల్లెల సాయిమనోహర్, గుర్రం వీరబాబు, దేవనబోయిన తరుణ్, జూనియర్ బాలికల విభాగంలో తల శిల సుప్రియ, కాసాని హేమశ్రీ, ఉయ్యూరు జ్ఞానశిరి, ఉయ్యూరు కీర్తన, జొన్నా కావ్య, జువ్వనపూడి అరుణ, చిలుకోటి హేమ, ఇందుపల్లి శ్రీవల్లి ఎంపికై నట్లు హెచ్ఎం వక్కలగడ్డ కేశవనారాయణ తెలిపారు. బాలురు ఈ నెల 10, 11, 12 తేదీలలో కర్నూల్‌లో జరిగే పోటీల్లో, బాలికలు ఈ నెల 9, 10, 11 తేదీ లలో శ్రీకాకుళంలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. హైస్కూల్లో మంగళవారం జరిగిన కార్యక్రమంలో హాకీ పోటీలకు ఎంపికైన బాలబాలికలను హెచ్ఎం, ఉపాధ్యాయులు అభినందించారు.

గ్రామీణ రహదారుల నిర్మాణానికి ప్రత్యేక శ్రద్ధ

ఎమ్మెల్యే డీఎన్నార్



కైకలూరులో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే డీఎన్నార్

కైకలూరు: గ్రామీణ రహదారుల నిర్మాణానికి విశేష కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే దూలం నాగేశ్వర రావు(డీఎన్నార్) పేర్కొన్నారు. స్థానిక బైపాస్ రోడ్డు నుంచి దానగూడెం రోడ్డు వరకు రూ.65 లక్షల నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులకు మంగళవారం ఆయన శంకుస్థాపన చేశారు. పూర్తి నాణ్యత ప్రమాణాలతో రోడ్డు నిర్మించాలని కాం ట్రాక్టర్‌కు సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ అడవి కృష్ణ, సర్పంచ్ దానం మేరీ నవరత్న కుమా రి, ఎంపీటీసీ మంగినేని రామకృష్ణ, ఏఎంసీ డైరెక్టర్ ఉంద్రమట్ల ఏసుకుమార్, నాయకులు నిమ్మల సాయి, వడ్లాని సుబ్బారావు, తోట మాధవ్, మాని కొండ సత్యనారాయణ, గోవర్ధన్ పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే సీఎం జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యం

గుడివాడ ఎమ్మెల్యే కొడాలి నాని



మోటూరు సచివాలయ శిలాఫలకాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే కొడాలి నాని, పక్కన ప్రజాప్రతినిధులు

గుడివాడరూరల్: ప్రజా సంక్షేమమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని గుడివాడ ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) పేర్కొ న్నారు. పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనేం దుకు మంగళవారం మండలంలోని మోటూరు గ్రామానికి ఎమ్మెల్యే కొడాలి నాని విచ్చేశారు. తొలుత ఎమ్మెల్యే కొడాలి నానికి వైఎస్సార్ సీపీ నాయకుడు గంటా సురేష్ ఆధ్వర్యంలో నాయ కులు, కార్యకర్తలు, గ్రామస్తులు పూలవర్షంతో ఘన స్వాగతం పలికారు. భగీరథ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించిన అనంతరం శ్రీఆం జనేయస్వామి దేవస్థానంలో ఎమ్మెల్యే కొడాలి నాని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం రూ.14.25 లక్షలతో నూతనంగా నిర్మించిన పీఏసీఎస్ ఆఫీస్ కార్యాలయాన్ని సొసైటీ అధ్యక్షుడు ఇమ్మడి అశో క్‌తో ఎమ్మెల్యే ప్రారంభించారు. అక్కడ నుంచి స్వర్గీయ వంగవీటి మోహనరంగా విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం రూ.40 లక్షలతో నిర్మించిన సచివాలయ భవనాన్ని ఎమ్మెల్యే నాని గ్రామ సర్పంచ్ కొరగంటి పద్మతో ప్రారంభింపజేయించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ మోటూరు గ్రామంలో సచివాలయం, సీసీ రోడ్లు, బీటీ రోడ్లు రూ.1.23 కోట్లు, నాడు-నేడు ఫేజ్-2లో జెడ్పీహైస్కూల్ అదనపు తరగతి గదుల నిర్మాణానికి రూ.1.47 లక్షలు వెరసి రూ.2.70 కోట్లతో పనులు ప్రారంభించామన్నారు. సచివాల యం, అదనపు తరగతి గదుల నిర్మాణం పూర్తి కాగా మిగిలిన పనులు జరుగుతున్నాయన్నారు. అభివృద్ధి జరిగింది, మంచి చేశామని అనిపిస్తే రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీని గెలిపించి మరోసారి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమం త్రిగా చేయాలని ప్రజలను కోరారు. అనంతరం రూ.2కోట్లతో 33/11కేవీ విద్యుత్ సబ్ స్టేషన్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్యక్రమంలో మార్కె ట్‌యార్డ్ చైర్‌పర్సన్ మట్టా నాగమణివిక్టర్, ఎంపీపీ గద్దే పుష్పరాణి, ఎంపీటీసీ సభ్యురాలు గొర్రె వరల క్ష్మి, వైస్ ఎంపీపీ భట్టు నాగమల్లేశ్వరి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు మట్టా జాన్‌విక్టర్, వైఎ స్సార్ సీపీ జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు మెరుగుమాల కాళీ, నాయకులు పాలడుగు రామ్ ప్రసాద్, గుడ్లవల్లేరు బాబ్జీ, మండలి హనుమం తరావు, పాలేటి చంటి, ఆర్‌కె, కొరగంటి పండు, అద్దేపల్లి పురుషోత్తం, ఏలేటి ఆంజనేయులు, మం డల వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ మేకల సత్య నారాయణ, తహసీల్దార్ రామాంజనేయులు, పం చాయతీ రాజ్ డీఈ హరనాథ్‌బాబు, ఏఈ సూరి బాబు పాల్గొన్నారు.

పేదలకు కార్పొరేట్ వైద్యం అందించడమే ధ్యేయం

ఎంపీపీ పుష్పరాణి



వైద్య సేవలను పరిశీలిస్తున్న ఎంపీపీ పుష్పరాణి



బొడ్డపాడులో ఆరోగ్య వివరాలు తెలుసుకుంటున్న డాక్టర్ అజిత్



తాడినాడులో పరీక్షలు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

గుడివాడరూరల్: పేదలకు కార్పొరేట్‌స్థాయిలో వైద్య సేవలు అందించడమే వైఎస్సార్ సీపీ ప్రభుత్వ ధ్యేయమని ఎంపీపీ గద్దే పుష్పరాణి పేర్కొన్నారు. మండలంలోని కల్వపూడి అగ్రహారం సచివాలయం వద్ద జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడత వైద్య శిబిరాన్ని మంగళవారం మండల వైఎస్సార్ సీపీ అధ్య క్షుడు మట్టా జాన్‌విక్టర్, ప్రజాప్రతినిధులు, అధికారు లతో కలసి ఎంపీపీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రజల శ్రేయస్సు కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష పేరిట ఉచితంగా అన్ని రకాల వైద్య సేవలను అందచేసి మందులు పంపిణీ చేస్తున్నార న్నారు. వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు మట్టా జాన్‌విక్టర్ మాట్లాడుతూ గ్రామస్థాయిలోనే పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే సంకల్పంతోనే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించి మొదటి విడత విజయవంతం చేశామని తెలిపారు. అదే విధంగా రెండో విడత శిబిరాలను కూడా విజయ వంతం చేస్తామన్నారు. పీహెచ్‌సీ వైద్యాధికారి దీప్తి మాట్లాడుతూ వివిధ రకాల వ్యాధులకు సంబంధించి 450మందికి వైద్య సేవలు అందించి ఉచితంగా మం దులు పంపిణీ చేసినట్లు తెలిపారు. సర్పంచ్ పోటూరి వెంకటేశ్వరమ్మ, ఎంపీడీఓ జ్యోతి, పీఏసీఎస్ అధ్య క్షుడు ఏలేటి ఆంజనేయులు, ఎంపీటీసీ సభ్యుడు శ్రీరామాంజనేయులు, వైఎస్సార్‌సీపీ నాయకులు పోటూరి శ్రీమన్నారాయణ, గద్దే రాము, పంచాయతీ కార్యదర్శి హరికృష్ణ, వీఆర్వో శేఖర్ పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్షతో పేదలకు మేలు

తోట్లవల్లూరు: జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరా లతో పేదలకు ఎంతో మేలు జరుగుతుందని తోట్లవ ల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ మాధవి పేర్కొన్నారు. మండలంలోని బొడ్డపాడులో జగనన్న ఆరోగ్య సురక్ష 2.0 వైద్య శిబిరం మంగళ వారం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ మాధవి, డాక్టర్ అజిత్, డాక్టర్ అనిత 515 మందికి ఆరోగ్య పరీ క్షలు నిర్వహించి మందులను ఉచితంగా అందజే శారు. 63 మందికి కంటి పరీక్షలు చేశారు. సర్పంచ్ మూడే శివశంకరరావు, కార్యదర్శి అంజనాదేవి, ఎంపీ హెచ్ఈఓ మాణిక్యం, ఆరోగ్యమిత్ర గురవయ్య పాల్గొ న్నారు.

ఆరోగ్య సురక్షను సద్వినియోగం చేసుకోవాలి

కలిదిండి: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ ఎస్.మ ధుసూదన్‌రెడ్డి కోరారు. రెండో విడత ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని మంగళవారం తాడినాడులో ఏర్పాటు చేశారు. శిబిరంలో 340 మందికి వైద్య సేవలు అందిం చినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ తాడి శ్రీనివాసరావు, వైద్య సిబ్బంది ఎ.శ్రీనివాస్, పి.హేమంత్, ఎస్.జాహ్నవి, కె.వెన్నెల పాల్గొన్నారు.

ధర్మకర్తల మండలి నియామకాలకు దరఖాస్తుల ఆహ్వానం

పామర్రు: పామర్రు మండలం ఉండ్రపూడి-పోలవరం అడ్డరోడ్డు వద్ద ఉన్న శ్రీ వీరాంజనేయస్వామి దేవస్థా నానికి ధర్మకర్తల మండలి సభ్యుల నియామకానికి ఉన్నతాధికారులు నోటిఫికేషన్ జారీ చేశారని ఆలయ ఏఓ ఎల్.సత్యవతి మంగళవారం తెలిపారు. ఆసక్తి గల వారు పూర్తి చేసిన దరఖాస్తులను సహాయ కమిష నరు, దేవదాయ ధర్మదాయ శాఖ మచిలీపట్నం, కృ ష్ణాజిల్లా వారి కార్యాలయానికి 20 రోజుల లోపు అం దజేయాలని కోరుచున్నట్లు ఆలయ ఏఓ సత్యవతి పేర్కొన్నారు.

కైకలూరులో..

కైకలూరు: దేవదాయ శాఖ నిర్వహణలోని కైకలూరు మండలం వరహాపట్నం లక్ష్మీనృసింహ ఆలయం, కలి దిండి మండలం వెంకటాపురంలో వల్లభేశ్వరస్వామి ఆలయాలకు నూతన ధర్మకర్తల మండలి నియామకా లకు దరఖాస్తులు కోరుతున్నట్లు ఆయా ఆలయాల ఈఓలు వీఎన్‌కే శేఖర్, శింగనపల్లి శ్రీనివాసరావు మం గళవారం తెలిపారు. ఆసక్తి గల వారు ఏలూరు జిల్లా దేవదాయ శాఖ సహాయ కమిషనర్‌కు దరఖాస్తులను ఈ నెల 23వ తేదీలోగా పంపాలని పేర్కొన్నారు.